క్లుప్తంగా

తెలంగాణ ఉద్యమకారులకు ద్రోహం



కేసముద్రం: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు కేసుల పాలయ్యారని, ఉద్యమ ద్రోహులు మాత్రం బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదవులు అనుభవిస్తున్నారని కేసముద్రం మండలానికి చెందిన ఉద్యమకారులు, కేసముద్రంస్టేషన్ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, వేల్పుల రేవంత్ విమర్శించారు. శుక్రవారం తెలంగాణ ఉద్యమ కేసు నిమిత్తం హన్మకొండ కోర్టుకు హాజరైన సందర్భంగా, వారు మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో కేసుల పాలైన తాము 12 ఏళ్లుగా కోర్టుల చుట్టూ తిరుగుతున్నామన్నారు. కార్యక్రమంలో కొంతం సూర్యనారాయణ, శివారపు శ్రీధర్, చిలుకూరి కరుణాకర్, సతీష్, యాదగిరి పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా కట్టయ్య



కేసముద్రం: కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన చిన్నాల కట్టయ్యను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు శుక్రవారం ఇనుగుర్తి మండల కేంద్రంలో కట్టయ్యకు ఎమ్మెల్యే అభ్యర్థి మురళీనాయక్ నియామక పత్రాన్ని అందజేశారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



బయ్యారం: మండలంలోని రామచంద్రాపురం పంచాయతీకి చెందిన పలువురు శుక్రవారం భద్రాద్రి గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గణేష్, నాయకులు లక్ష్మణ్, మురళీకృష్ణ, వెంకన్న పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డిపై చర్య తీసుకోవాలి



తొర్రూరు: కాంగ్రెస్ సభలో దళితులను తన్ని రేవంత్‌రెడ్డి అవమానించాడని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. రేవంత్‌రెడ్డి కుల దురహంకారి అన్నారు. అవమానించిన రేవంత్‌రెడ్డిపై చర్య తీసుకోవాలన్నారు. దళితుల అభివృద్ధి బీఆర్ఎస్ హయాంలోనే జరిగిందన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, నాయకులు ధరావత్ రాజేష్‌నాయక్, కాలునాయక్, జనార్దన్‌రాజు, టీకు నాయక్, బీకు, రాయిశెట్టి వెంకన్న పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎల్లగౌడ్

ఖానాపురం: యువజన కాంగ్రెస్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా మండలంలోని బుధరావుపేటకు చెందిన మోడెం ఎల్లగౌడ్‌ను నియమించారు. శుక్రవారం ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఎల్లగౌడ్ మాట్లాడుతూ పార్టీ కోసం, ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా సునీల్

ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శిగా బత్తిని సునీల్‌ను నియమించినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రపంచ ఇమ్యూనైజేషన్ డే వేడుకలు

నర్సంపేట రూరల్ : మండలంలోని లక్నెపల్లి శివారులోని బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్ సైన్సెస్ కళాశాలలో శుక్రవారం ప్రపంచ ఇమ్యూనైజేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలను బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రాణాలను కాపాడంలో వ్యాక్సిన్‌లకు అధిక ప్రాధాన్యం ఉందన్నారు.

నల్లబెల్లం విక్రయిస్తే చర్యలు తప్పవు

గూడూరు: నిబంధనలకు విరుద్ధంగా నాటుసారా తయారు, విక్రయ, రవాణా, నల్లబెల్లం విక్రయిస్తే పట్టుబడిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎక్సైజ్ సీఐ ఎస్. భిక్షపతి హెచ్చరించారు. మండల కేంద్రంలోని ఎక్సైజ్‌శాఖ సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం ఆయన స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనంతోపాటు 20లీటర్ల నాటుసారా, 100కిలోల నల్లబెల్లం చూపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని ఎర్రకుంటతండా సమీపంలో బోడ సురేష్, బోడ నరేష్ అనే ఇద్దరు అన్నదమ్ములు వాహనంపై నల్లబెల్లం, నాటుసారాతో వచ్చి పట్టుబడ్డారన్నారు. వాహనం స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశామన్నారు. గుడుంబా వ్యాపారం చేసే వారిపై నిఘా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై హనుమంతరావు, హెడ్ కానిస్టేబుల్లు, బుచ్చయ్య, సిబ్బంది సుధాకర్, యుగంధర్, వెంకన్న, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



గూడూరు: బెల్లం, నాటుసారా చూపుతున్న సీఐ భిక్షపతి



మహబూబాబాద్ రూరల్: బెల్లంపానకం పారబోస్తున్న ఎస్సై, సిబ్బంది

గుడుంబా స్థావరాలపై దాడులు

మహబూబాబాద్ రూరల్: సార్వత్రిక ఎన్నికల తనిఖీల్లో భాగంగా మహబూబాబాద్ టౌన్ పోలీసులు జిల్లా కేంద్రంలోని పలుప్రాంతాల్లో శుక్రవారం గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా టౌన్ ఎస్సై వి.దీపికరెడ్డి సుందరయ్య నగర్ కాలనీలో గుర్తు తెలియని వ్యక్తులు ఓ ఇంటి సమీపంలో నిల్వ ఉంచిన వెయ్యి లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేశారు. ప్రతి రోజు తనిఖీలు, దాడులు జరుగుతాయని ప్రజలు అసాంఘిక కార్యకలాపాల్లో తలదూర్చి సమస్యలను కొనితెచ్చుకోవద్దని ఎస్సై తెలిపారు.

క్రీడా పోటీల్లో బాలికల ప్రతిభ



విజేతలను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

డోర్నకల్: వరంగల్‌లో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలల రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో డోర్నకల్ మైనారిటీ గురుకుల పాఠశాల బాలికలు ప్రతిభ కనబర్చారు. వరంగల్‌లో ఈనెల 6నుంచి మూడు రోజులపాటు జరిగిన రాష్ట్రస్థాయి పలు క్రీడాపోటీల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా జట్లకు ప్రాతినిధ్యం వహించిన డోర్నకల్ పాఠశాలల బాలికలు ప్రతిభ కనబర్చారు. అండర్–14 కబడ్డీ పోటీల్లో వరంగల్ జట్టు ప్రథమ స్థానంలో నిలువగా డోర్నకల్‌కు చెందిన బాలికలు కావ్యశ్రీ, శృతి, యాకూబ్‌బీ జట్టులో ప్రతిభ కనబర్చారు. అండర్–17 ఖోఖో జట్టు ప్రథమ స్థానంలో, డోర్నకల్ పాఠశాల బాలిక అక్షయ జట్టులో ప్రతిభ కనబర్చింది. షాట్‌పుట్‌లో పాఠశాల బాలిక ఎస్‌కె నస్మా రాష్ట్రస్థాయిలో మూడోస్థానంలో నిలిచింది. టోర్నమెంట్‌లో ప్రతిభ కనబర్చిన బాలికలు అండర్–14 (కబడ్డీ) కావ్యశ్రీ, శృతి(8వ తరగతి), షార్ట్‌పుట్‌లో ఎస్‌కె నస్మా(7వ తరగతి) అండర్–17 (కబడ్డీ) శ్రీలక్ష్మి, సమీర(10వ తరగతి), హాకీలో హాజీమ(10వ తరగతి) జనవరి–2024లో జరిగే ఇంటర్ సొసైటీ లీగ్‌కు ఎంపికయ్యారు. ప్రిన్సిపాల్ రిజ్వానా, పీఈటీ కల్యాణితో పాటు సిబ్బంది అభినందించారు.

నివాళి

గూడూరు: మండలంలోని పొనుగోడుకు చెందిన ప్రముఖ విద్యావేత్త, హన్మకొండ, గూడూరులో శ్రీనిధి విద్యా సంస్థల అధినేత దివంగత మోతుకూరి దేవేందర్‌రావు జయంతి వేడుకలను శుక్రవారం ఆయన కుటుంబ సభ్యులతోపాటు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యమంలో ఆయన కుమారుడు నితిన్, సర్పంచ్ మోతుకూరి భిక్షపతి, టీఎంఎం నాయకుడు బెజ్జం రమేష్, కొండయ్య, వేణు, శ్రీను, యుగంధర్ కొనియాడారు.

పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటా..

మరిపెడ: కాంగ్రెస్ పార్టీ ఏ నిర్ణయం తీసుకున్న దానికి కట్టుబడి ఉంటానని డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థి మాలోతు నెహ్రూనాయక్ అన్నారు. చివరిరోజు మాలోతు నెహ్రూనాయక్ స్వతంత్ర్య అభ్యర్థిగా శుక్రవారం నిమినేషన్ దాఖలు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ బంపర్ మెజార్టీతో గెలువబోతున్నట్లు తెలిపారు. ఈనెల 15న కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పోటీపై నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు కోట వెంకట్‌రెడ్డి, రత్నాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

‘ప్రజలు బుద్ధి చెప్పాలి’

గార్ల: కేంద్ర, రాష్ట్ర పాలక పార్టీలు బీజేపీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులకు ఈ ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని న్యూడెమోక్రసీ పార్టీ మండల కార్యదర్శి జి.సక్రు కోరారు. శుక్రవారం గార్లలోని ఎన్డీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి చేయకుండా పూటకో రంగు మార్చే వ్యక్తులను ప్రజలు ఓడించాలని సూచించారు. ఇల్లందు నియోజకవర్గంలో న్యూడెమోక్రసీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడ్డ మోకాళ్ల కృష్ణను ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో మనోహర్, వీరభద్రం, సీహెచ్ గణేష్, మంగీలాల్, మాన్యా, శ్రీను, భద్రాజీ, మంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

సభతో గెలుపు ముందే ఖరారు

తొర్రూరు: పాలకుర్తి కాంగ్రెస్ సభతో పార్టీ గెలుపు ముందే ఖరారైందని నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి యశస్వినిరెడ్డిలు తెలిపారు. డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాలకుర్తిలో నిర్వహించిన కాంగ్రెస్ సభకు ఊహించని రీతిలో జనం స్వచ్ఛందంగా వచ్చారన్నారు. రేవంత్‌రెడ్డి కార్యకర్తల్లో జోష్ నింపారని, అభిమానంతో కార్యకర్తలు రేవంత్‌రెడ్డి పాదాలను తాకితే వారించి ఆయన పైకి లేపారన్నారు. దానిపై బీఆర్ఎస్ నేతలు వివాదం సృష్టిస్తున్నారన్నారు. ఎర్రబెల్లి ఎన్ని జిమ్మిక్కులు చేసినా గెలిచేది కాంగ్రెస్సే అన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు నెమరుగొమ్ముల ప్రవీణ్‌రావు, నిరంజన్‌రెడ్డి, హరిప్రసాద్, జాటోతు నెహ్రూ, హామ్యానాయక్, సంతోష్ పాల్గొన్నారు.

విద్యార్థుల ఉత్తీర్ణ శాతం పెంచాలి

చెన్నారావుపేట: పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని ఎంఈఓ రత్నమాల అన్నారు. స్థానిక హైస్కూల్‌లో శుక్రవారం ప్రైమరీ లెవల్, ఫిజికల్ సైన్స్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు తప్పకుండా కాంప్లెక్స్ సమావేశాలకు హాజరుకావాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. ప్రత్యేక తరగతులకు విద్యార్థులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.

విద్యార్థులకు షూస్ పంపిణీ



పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు

కురవి: మండలంలోని సూదనపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో వరంగల్‌లోని కాశీబుగ్గకు చెందిన ఎడ్యూటూ ఆల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు షూస్, విద్యా సామగ్రిని శుక్రవారం పంపిణీ చేశారు. హెచ్‌ఎం దరావత్ వెంకన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎర్రగుంట్ల అంబదాస్, భూపతి వెంకన్న మాట్లాడుతూ.. 2023 ఆగస్టులో సంస్థను స్థాపించడం జరిగిందని తెలిపారు. పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు సాయం అందజేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్నం ప్రదీప్‌కుమార్, మాధవరావు, తాతారావు, అస్మత్‌పాషా, అంజద్‌పాషా, విజయ్, సంధ్యారాణి, సురేష్, ఫౌండేషన్ సభ్యులు నాగరాజు, మల్లేష్, ఏఎంసీ చైర్మన్ గంగాధరి వెంకటనర్సయ్య పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

కురవి: ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని సర్పంచ్ జంగిలి హరిప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని గుండ్రాతిమడుగు(విలేజి) గ్రామంలోని ఉన్నత పాఠశాల హెచ్‌ఎం జానయ్య అధ్యక్షతన బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు లలిత, జబ్బార్, నరేందర్‌లకు సన్మానసభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగికి బదిలీలు సాధారణమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘువేందర్, యాదగిరి, స్వర్ణ, సురేష్, మహేష్, రమ, బిక్షపతి, లక్ష్మా, విజయ్‌చందర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



కురవి: సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం

ఉద్యోగులకు బదిలీ సహజం

నెల్లికుదురు: ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని పనిచేసిన చోట చిత్త శుద్ధితో పనిచేసి మంచి పేరు తెచ్చుకుంటే తగిన గుర్తింపు ఉంటుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అరిగకూటి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేసిన పొక్కుల సదానందం, అధ్యాపకులు రెబ్బ శ్రీనివాసరావు, షేక్ సమీనా, పెరుగు అనితలకు శుక్రవారం ఆత్మీయ వీడ్కోలు సన్మానం ఘనంగా నిర్వహించారు.

ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి



జెండా ఆవిష్కరిస్తున్న అధ్యక్షుడు శ్రీనివాస్

కేసముద్రం: మున్నూరుకాపులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని ధన్నసరి మున్నూరుకాపు కుల సంఘం అధ్యక్షుడు దశ్వాయి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని ధన్నసరి గ్రామంలో సంఘం మొదటి వార్షికోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ఆయన మాట్లాడారు. అందరం కలిసికట్టుగా ఉండి కులసంఘాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు పింగిలి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి రవిందర్, రాజేంద్రప్రసాద్, సంక్షేమ సంఘం సొసైటీ అధ్యక్షుడు దశ్వాయి సందీప్, మిర్యాల యాకయ్య, సురేష్ పాల్గొన్నారు.

అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

సాక్షి నెట్‌వర్క్: నియోజకవర్గం ప్రజల సంక్షేమమే నా ధ్యేయం అని డోర్నకల్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. దంతాలపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గార్ల మండలంలోని సత్యనారాయణపురం, చిన్నకిష్టాపురం, పెద్దకిష్టాపురం, ములకనూరు, సీతంపేట పంచాయతీల్లో ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ, జెడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందులు రోడ్‌షోల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు. అభివృద్ధికి మారుపేరు బీఆర్ఎస్ అని శంకర్‌నాయక్ కుమార్తె తేజస్వీ అన్నారు. మహబూబాబాద్ మండలంలోని సాదు తండా గ్రామ పరిధిలో తేజస్వీ ప్రచారం నిర్వహించారు. డోర్నకల్ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్యానాయక్‌ను గెలిపించాలని మండలంలోని పెరుమాళ్లసంకీస గ్రామంలో మున్సిపల్ చైర్మన్ వీరన్న ప్రచారం నిర్వహించారు. శంకర్‌నాయక్‌ను మరోసారి ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి సీతామహలక్ష్మీ అన్నారు. ఇనుగుర్తి మండల కేంద్రంలో ఆమె మాట్లాడారు.

కాంగ్రెస్..

కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్ అన్నారు. ఇనుగుర్తి మండలంలోని తారాసింగ్‌తండా జీపీ, పాతతండా జీపీ, కోమటిపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డోర్నకల్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాటోత్ రామచంద్రునాయక్ అన్నారు. మండలంలోని పెద్దనాగారం, బంజర, గోల్‌బొడ్కతండా, ముంగిమడుగు, కొమ్ములవంచ గ్రామాల్లో ప్రచారంలో భాగంగా పర్యటించారు. గంగారం మండలంలోని మద్రిగూడెం క్లస్టర్ పరిధిలోని కామారం బర్లమల్లయ్యగుంపు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారంటీ హామీలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి



మచ్చర్ల గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్

● ఎమ్మెల్యే అభ్యర్థి బానోతు శంకర్‌నాయక్

గూడూరు: తొమ్మిదేళ్ల పాలనలో సీఎం కేసీఆర్, నియోజకవర్గంతోపాటు మండలంలో తాను చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని మహబూబాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోతు శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని మచ్చర్ల, బ్రాహ్మణపల్లి, ఏపూరు, చక్రుతండా, దామరవంచ, దుబ్బగూడెం, గోవిందాపురం గ్రామాలలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా మచ్చర్ల గ్రామంలో కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయా గ్రామాల్లో మాట్లాడుతూ.. గత కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో అభివృద్ధి జరగలేదన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలు సీమాంధ్ర పార్టీలతో కుమ్మక్కై రాష్ట్రాన్ని దోచుకోవాలని చూస్తున్నాయని మండిపడ్డారు. అధికార కాంక్షతో వస్తున్న కాంగ్రెస్, బీజేపీల మాటలు నమ్మి మోసపోతే.. గోస పడతారని తెలిపారు. కేసీఆర్ ప్రజా సంక్షేమ పథకాలను గుర్తించి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. కాంగ్రెస్, బీజేపీల నుంచి పలువురు నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి, నూకల సురేందర్, రాష్ట్ర నాయకుడు భీరవెల్లి భరత్‌కుమార్ రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ ఎండి. ఖాసీం, వైస్ ఎంపీపీ ఆరె వీరన్న, బానోతు నర్సింహనాయక్, జలగం సంపత్ రావు, ముక్కా లక్ష్మణ్‌రావు, కోడి రవి, జలగం సంపత్‌రావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ముమ్మరంగా పోలీసుల తనిఖీలు

డోర్నకల్: డోర్నకల్ రైల్వేస్టేషన్‌లో శుక్రవారం సివిల్, ఆర్‌పీఎఫ్, జీఆర్‌పీ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. 2, 3, 4వ ప్లాట్‌ఫాంలపై ప్రయాణికుల బ్యాగులు, సామగ్రిని తనిఖీ చేశారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో డోర్నకల్‌తో పాటు గ్రామాల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నట్లు డోర్నకల్ సీఐ బి.ఉపేందర్‌రావు తెలిపారు.

గార్ల: గార్ల రైల్వేస్టేషన్‌లో రైళ్లు నిలిచిన సమయంలో స్టేషన్‌లో శుక్రవారం ఎస్సై బానోత్ వెంకన్న సిబ్బందిచే ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. రైల్వేస్టేషన్‌లో దిగిన ప్రయాణికుల బ్యాగులను పోలీసలు క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీల్లో ఏఎస్సై రవీందర్, హెడ్‌కానిస్టేబుల్ బాలకృష్ణ, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, మంగీలాల్, స్వేత, రాము పాల్గొన్నారు.



డోర్నకల్: ప్రయాణికుడి బ్యాగు తనిఖీ చేస్తున్న పోలీసులు

బీఆర్ఎస్‌నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు



మహబూబాబాద్ రూరల్: మురళీనాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన ముస్లిం మహిళలు



దంతాలపల్లి: రాంచంద్రునాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

మహబూబాబాద్ రూరల్: బీఆర్ఎస్ నుంచి పలువురు ముఖ్యనేతలు, కార్యకర్తలు, ట్రాన్స్ జెండర్లు, మహిళలు కాంగ్రెస్ పార్టీలో గురువారం రాత్రి చేరారు. మున్సిపాలిటీ 23వ వార్డు పరిధిలో జరిగిన చేరికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఉమామురళీ నాయక్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దేవరం ప్రకాష్ రెడ్డి, నాయకులు అయ్యప్ప రెడ్డి, శంతన్ రామరాజు, మోతిలాల్ పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని 21వ వార్డు ముస్లిం మహిళలు మురళీనాయక్ సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు.

దంతాలపల్లి: మండలంలోని ఆగపేట మాజీ సర్పంచ్ కొత్త పద్మకొమిరెల్లి, మాజీ ఎంపీటీసీ ఎర్రం వెంకట్రాములు, బిరిశెట్టిగూడెం గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ వెంకటరెడ్డి, మూడు గ్రామాల నుంచి సుమారు 200 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రాంచంద్రునాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు.

ఆపదలో షీటీంను సంప్రదించాలి



మాట్లాడుతున్న ఎస్సై సునంద

కేసముద్రం: మహిళలు ఆపద సమయంలో డయల్ 100, షీటీం నంబర్‌ను సంప్రదించాలని షీటీం ఎస్సై సునంద అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మహిళలు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా సమస్య తలెత్తితే, మౌనంగా ఉండకుండా షీటీంని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వప్న, ఏఎస్సై కృష్ణమూర్తి, ఆనందం, అరుణ, పార్వతి, రమేష్ పాల్గొన్నారు.

ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు



మాక్ పోలింగ్‌లో పాల్గొన్న విద్యార్థినులు, ఉపాధ్యాయులు

కేసముద్రం: ప్రజాస్వామ్యంలో ఓటు ఆయుధం లాంటిదని శ్రీవివేకవర్ధిని హైస్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ అన్నారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థులకు ప్రజాస్వామ్య పద్ధతిలో మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఓటును రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈమేరకు విద్యార్థులే రాజకీయ నాయకులుగా ప్రచారం చేసి, నామినేషన్లు వేయడం, ఎన్నికలు, ఓట్ల లెక్కింపు, విజేతల ప్రకటన వంటి కార్యక్రమం నిర్వహించారు. స్కూల్ లీడర్‌గా శివతేజ విజయం సాధించినట్లు తెలిపారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

నెల్లికుదురు: ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపానికి గురై మద్యం మత్తులో ఓ వ్యక్తి గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈసంఘటన మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బ్రాహ్మణకొత్తపల్లి గ్రామానికి చెందిన వగలగాని యాకన్న (35)వ్యవసాయం చేసుకుంటూ గీత కార్మికుడిగా జీవిస్తున్నట్లు తెలిపారు. ఈక్రమంలో ఆర్థిక ఇబ్బందులతో కుటుంబ భారం మోయలేక మద్యానికి బానిసైనట్లు తెలిపారు. ఈ నెల 9న మద్యం మత్తులో మద్యంలో గడ్డి మందును కలుపుకుని తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించిందని వైద్యులు సూచించినట్లు తెలిపారు. మెరుగైన చికిత్సకోసం వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా యాకన్న మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతుడి భార్య వగలగాని రాజేశ్వరి ఫిర్యాదు మేకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.